# మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య

పరిగి, డిసెంబర్ 10: మహిళలు ఆర్థికంగా ఎదిగేలా కార్యక్రమాల రూపకల్పన చేపట్టాలని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య సూచించారు. మంగళవారం పరిగిలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన పరిగి పట్టణ మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనతోపాటు ఆర్థిక ఎదుగుదలకు చేపట్టాల్సిన చర్యలను అమలు చేయాలన్నారు. ప్రధానంగా స్వయం ఉపాధి రంగంతో ఆర్థిక స్వావలంబన సాధ్యమన్నారు. ఇందుకుగాను మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించడంతోపాటు ఇతర అంశాలలో తోడ్పాటుగా నిలవాలని మహిళా సమాఖ్య వారిని కోరారు. కార్యక్రమంలో మెప్మా పీడీ రవికుమార్, టీఎంసీ వెంకటేశ్, సీఈవో భాగ్యలక్ష్మి, మహిళా సంఘం అధ్యక్షురాలు నర్సమ్మ పాల్గొన్నారు.

### పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా

# మహిపాల్‌రెడ్డి నియామకం



మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

కులకచర్ల, డిసెంబర్ 10 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పరిధిలో ఉన్న పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి నియమించినట్లు దేవాదాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత దేవాలయ కమిటీ రద్దుకావడంతో ఈవోనే దేవాలయ పూర్తి బాధ్యతలు నిర్వహించారు. దేవాలదాయ శాఖ నుంచి పాంబండ దేవాలయ కమిటిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో దేవాలయ కమిటీ, ఈవో ఆధ్వర్యంలో దేవాలయంలో వివిధ ఉత్సవాలు నిర్వహించనున్నారు. కాగా ఈ నెల 15న ప్రమాణస్వీకారం చేయనున్నట్లు మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డిని పలువురు నాయకులు సన్మాణించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధానికి అందరూ సహకరించాలి



ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న జీవమిత్ర పౌండేషన్ నిర్వాహకులు

కులకచర్ల, డిసెంబర్ 10 : ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జీవమిత్ర ఫౌండేషన్ నిర్వాహకులు సాయిభరత్‌కుమార్, ఉత్తమ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పువాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నియంత్రించాలని, ప్రత్యామ్నాయంగా ఇతర వాటిని ఉపయోగించాలని కోరారు.

# క్రీడాకారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి



బంట్వారం జడ్పీహెచ్‌ఎస్ ఆవరణను పరిశీలిస్తున్న అధికారులు

బంట్వారం, డిసెంబర్ 10 : మండల కేంద్రంలో నిర్వహించే సీఎం కప్ క్రీడాపోటీల్లో ఎలాంటి లోటు పాట్లు రాకుండా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి కమలాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్, మాడల్ స్కూల్ పరిసరాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల క్రీడాకారులను మండల స్థాయి ఎంపికలో పారదర్శకంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె రాములు, ఎంఈవో వేంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

# గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



వాలీబాల్ క్రీడాకారులతో సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి సంధ్యారాణి

యాచారం, డిసెంబర్ 10 : క్రీడాకారులు ఆటలో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి సంధ్యారాణి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ –2024 మండల స్థాయి క్రీడాపోటీలను మంగళవారం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సమక్షంలో ప్రారంభించారు. మూడు రోజులు జరిగే క్రీడా పోటీల్లో భాగంగా మొదటి రోజు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా యాచారం బాలికలు, రన్నరప్‌గా చింతపట్ల పాఠశాల బాలికలు నిలవగా, నందివనపర్తికి చెందిన బాలురు విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. గ్రామీణ క్రీడాకారులను అన్ని విధాల ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు మండల స్థాయిలో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పరిగి : రాఘవాపూర్ స్టేజీ వద్ద దృశ్యం

## కమ్మేసిన పొగమంచు..

పరిగి, డిసెంబర్ 10 : పరిగి పట్టణ శివారుతోపాటు పలు గ్రామాల పరిధిలో మంగళవారం ఉదయం పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన పొగమంచు ఉదయం 7 గంటల వరకు ఉన్నది. ప్రధాన రహదారులపై పొగమంచుతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పరిగి–షాద్‌నగర్ రహదారిపై ఉదయం సమయంలో పొగమంచు అధికంగా ఉండడంతో వాహనదారులు ఎదురుగా ఏ వాహనం వస్తున్నది తెలియని పరిస్థితిలో లైట్లు వేసుకొని మరీ వాహనాలు నడిపించారు. ఈ వాతావరణం చల్లటి ప్రాంతాలను తలపించింది.



పరిగి–షాద్‌నగర్ రహదారిలో..

### గంజాయి అమ్ముతున్న

## వ్యక్తి అరెస్ట్

వికారాబాద్, డిసెంబర్ 10: గంజాయి అమ్ము తున్న వ్యక్తిని ఎక్సైజ్ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా మధ్య నిషేధ , ఆబ్కారీ అధికారి విజయ భాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వికారాబాద్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఒక వ్యక్తి గంజాయి రవాణా, అమ్మకాలు చేస్తు న్నా డు అనే సమాచారం మేరకు వికారా బాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం , దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గుల్బర్గాకు చెందిన వ్యక్తి తనిఖీ చేయగా అతడి దగ్గర 200 గ్రాముల ఎండు గంజాయి లభించింది. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, సిబ్బంది విష్ణు వర్ధన్ రెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయం



పరిగి: సాయన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



కులకచర్ల: సాయన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పరిగి, డిసెంబర్ 10: ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని నింపిన సామాజిక ఉద్యమకారుడు, పేదల ఆకలి తీర్చిన మహనీయుడుగా పేరుగాంచిన పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం పరిగిలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు పండుగ సాయన్న సేవలను కొనియాడారు. పేదలు పట్టెడన్నం కోసం పరితపిస్తున్న రోజుల్లో వారి ఆకలి తీర్చారని కొనియాడారు. సాయన్నకు నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పి.వెంకటయ్య, నాయకులు మాణిక్యం, ముకుంద నాగేశ్వర్, దోమ రాంచంద్రయ్య, సత్యానారాయణ ఉన్నారు.

**కులకచర్ల:** మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న వర్ధంతిని నిర్వహించారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సాయన్న ఆశయాలు చాలా గొప్పవని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ముదిజ్ సంఘం అధ్యక్షుడు చంద్రలింగం, ముదిరాజ్ సంఘం నాయకులు బీఎస్ ఆంజనేయులు, రవి, ఆనం దం, లక్ష్మణ్, గాదె మహిపాల్, వెంకటయ్యగౌడ్, కొండయ్యగౌడ్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అస్వస్థతకు ప్రభుత్వానిదే బాధ్యత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు

తాండూరు, డిసెంబర్ 10: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే హాస్టళ్లు సంక్షోభంలో పడ్డాయని బీఆర్‌ఎస్ నేతలు విమర్శించారు. తాండూరు గిరిజన బాలికల వసతి గృహంలో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి, హాస్టల్‌ను బీఆర్‌ఎస్ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు శోభారాణి, శకుంతల, సందీప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అనారోగ్యానికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో వంట నిర్వాహణ చేస్తున్న వారిని వెంటనే తొలగించడంతో పాటు నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో రోజు విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. హాస్టళ్లు యమపాశాలుగా మారాయని విమర్శించారు. బీఆర్‌ఎస్ పాలనలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించే వాళ్లమని గుర్తుచేశారు. విద్యార్థుల అస్వస్థతకు కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఇక మీదట ఎక్కడ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కాగావిద్యార్థులు అస్వస్థతకు గురికావడం చాలా బాధకరమన్నారు. అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి తెలిపారు. వసతి గృహంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. మరో వైపు కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నీరజ మాట్లాడుతూ విద్యార్థినులకు మెరుగైన చికిత్సలు జరిగేల చూస్తామన్నారు.

## ఆగిన బైక్‌ను ఢీకొట్టిన కారు.. చిన్నారికి తీవ్రగాయాలు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 10: రోడ్డుపై ఉన్న బైక్‌ను అతీవేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. కేపీహెచ్‌బీ కాలనీ పోలీసులు తెలిపిన ప్రకారం... ప్రగతినగర్‌కు చెందిన మేడూరి అశోక్‌చక్రవర్తి భార్యపిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. తిరువూరు నుంచి వస్తున్న భార్య, కూతురిని తీసుకొచ్చేందుకు అశోక్ చక్రవర్తి తన ద్విచక్ర వాహనంపై కేపీహెచ్‌బీ కాలనీలోని జేఎన్‌టీయూహెచ్ చౌరస్తాకు వచ్చాడు. అనంతరం భార్య, కూతురు స్వేచ్ఛ(రెండేండ్ల 10 నెలల)ను బైక్‌పై ఎక్కించుకుని ఇంటికి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో వెనుక నుంచి దూసుకొచ్చిన టాటా నెక్సాన్ ఈవీ కారు అతివేగంగా బైక్‌ను ఢీకొట్టగా తల్లీకూతుళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, చిన్నారి స్వేచ్ఛ పరిస్థితి విషమంగా ఉన్నది. కారు డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపినట్లు గుర్తించారు. అశోక్‌చక్రవర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### లారీ ఢీకొని వ్యక్తి మృతి

చర్లపల్లి, డిసెంబర్ 10: లారీ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లిలో నివాసముండే బదావత్ సుమన్(35) ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ తన కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. కాగా, మంగళవారం ఉదయం సుమన్ ఇంటి నుంచి తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా చర్లపల్లి పారిశ్రామికవాడలోని ఐఓసీఎల్ జైలు పెట్రోల్ పంపు వద్ద అతివేగంగా, అజాగ్రత్తగా జీహెచ్‌ఎంసీ చెత్త తొలగించే లారీ(నంబర్ టీఎస్08 యూజే 4243) వచ్చి సుమన్‌ను ఢీకొట్టింది. దీంతో వాహనాదారులు, స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మెరుగైన చికిత్స కోసం వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# మహిళ పై హత్యాయత్నం..కేసు నమోదు

పూడూరు, డిసెంబర్ 10: మన్నెగూడ ప్రాంతంలో పని చూయిస్తానని ఓ మహిళను హైదరాబాద్ నుంచి తీసుకువచ్చి హత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మధుసూదన్‌రెడ్డి కథనం ప్రకారం..మన్నెగూడ చౌరస్తాలోని హింరాన్ హోటల్ సమీపంలో తీవ్ర గాయాలతో పడిపోయిన మహిళ ఉందని సమాచారం అందిన వెంటనే అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. బాధితురాలు హైదరాబాద్ నగరం కాటేదాన్ సమీపంలోని బండ్లగూడ ప్రాంతానికి చెందిన బీబీ ఫాతిమ (38) గా తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన రాజు అనే వ్యక్తి మన్నెగూడ ప్రాం తంలో ఆమెకు పని చూయిస్తానని సోమవారం ఆమెను తీసుకు వచ్చినట్లు తెలిపారు. అర్ధరాత్రి వారి ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుందా లేదా.. ఎవరైనా వారిపై దాడి చేశారా.. ఆమెపై హత్యాయత్నం మన్నెగూడ ప్రాంతంలో చేశారా లేదా ఇతర ప్రాంతంలో చేసి ఇక్కడ వదిలి వెళ్లారా అనే కోణంలో దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు. బీబీ ఫాతిమ గొంతు కోయడంతో ఆమె నుంచి సరైన సమాచారం రాబట్టలేక పోయినట్లు వివరించారు. ఆమెను తీసుకు వచ్చిన వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నరని అతని పూర్తి వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. బీబీ ఫాతీమను వికారాబాద్ ప్రభుత్వ దవాఖాన నుంచి హైదరాబాద్‌లోని కోఠి ఈఎన్‌టీ దవఖానకు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై వివరించారు.

## మోటార్‌సైకిల్‌పై నుంచి జారి పడి మహిళ మృతి

పరిగి, డిసెంబర్ 10: మోటార్‌సైకిల్‌పై నుంచి కింద పడిన మహిళ తీవ్ర గాయాలపాలై మృతి చెందింది. ఈ ఘటన పరిగి మండలం నారాయణపూర్ శివారులో చోటు చేసుకుంది. ఎస్‌ఐ సంతోష్‌కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన నిదురం రాములు, ఆయన భార్య నిదురం లక్ష్మీలు సోమవారం ఉదయం పాలకూర తీసుకొని పరిగి మార్కెట్‌లో విక్రయించేందుకు మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా నారాయణపూర్ వాగు వద్ద ప్రమాదవశాత్తు లక్ష్మీ మోటార్‌సైకిల్‌పై నుంచి కింద పడిపోయింది. ఆమె తలకు బలమైన గాయం కావడంతో వెంటనే లక్ష్మిని పరిగిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని ఆసుపత్రికి రెఫర్ చేశారు. హైదరాబాద్ తరలించగా అప్పటికే లక్ష్మీ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లక్ష్మీ తమ్ముడు బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



దోమ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు జిల్లా వైద్యాధికారి జీవరాజు

దోమ, డిసెంబర్ 10 : ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అదనపు జిల్లా వైద్యాధి కారి జీవరాజు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 7న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దోమ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన స మయంలో విధుల్లో లేని ఇద్దరు ఏఎన్‌ఎం లు, ఇద్దరు అటెండర్లకు మెమోలు జారీ చేశా మని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో నిర్ల క్ష్యం వహించే అధికారులు ఎవరైనా సరే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. దవాఖానలో సిబ్బంది అందుబా టులో ఉండాలన్నారు. వైద్యం కోసం వచ్చే రోగులకు మెరు గైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రజిత, వైద్య సిబ్బంది ప్రభాకర్, వెంకటేశ్ తదిత రులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్‌కు ఫిర్యాదులు

### 45 రోజుల్లో 1100 ఫోన్లు రికవరీ

### బాధితులకు ఫోన్లను అందజేసిన క్రైమ్స్ డీసీపీ




బాధితురాలికి ఫోన్ అందజేస్తున్న సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నర్సింహ, ఇతర పోలీసు అధికారులు

సిటీబ్యూరో, డిసెంబర్ 10(నమస్తే తెలంగాణ): దొంగిలించిన 1100 సెల్‌ఫోన్లను సైబరాబాద్ పోలీసులు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. మంగళవారం సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రైమ్స్ డీసీపీ కె. నర్సింహ ఈ సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. 45 రోజుల్లో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టార్(సీఈఐఆర్) పోర్టల్‌లో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు డీసీపీ వివరించారు. రికవరీ చేసిన ఫోన్ల విలువ రూ.3.3కోట్లు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. నేడు సెల్‌ఫోన్ అనేది నిత్యావసర వస్తువుగా మారిందని, అందులో ఉండే డేటా కూడా చాలా విలువైందని, దానిని కాపాడుకోవాలన్నారు. బ్యాంకు ఖాతాలు, వాటి పాస్‌వర్డ్‌లు కూడా అందులోనే ఉంటున్నాయని, ఇలాంటి డేటాను ఫోన్లలో ఎలా భద్రపర్చుకోవాలనే విషయాలను ఆయన వివరించారు. సీఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి సైబరాబాద్ పోలీసులు 7500 ఫోన్లను రికవరీ చేశారని, అందులో ఈ ఏడాది 5500 ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. మాదాపూర్, బాలానగర్, మేడ్చల్, రాజేంద్రనగర్, శంషాబాద్ సీసీఎస్ విభాగాలతో పాటు ఆయా జోన్ల లాఅండ్‌ఆర్డర్ పోలీస్, ఐటీ సెల్ సంయుక్తంగా ఈ రికవరీ చేశాయన్నారు. ఈ సందర్భంగా పోయిన ఫోన్ చేతికి తిరిగి అందడంతో పలువురు బాధితులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## PUBLIC NOTICE

This is to inform to the public at large that **A.P. State Financial Corporation** has sanctioned a term loan of **Rs. 50.00 lakhs** to **M/s. Dr. Sara Rajender** at H.No. 3-24 situated at Ram Nagar Colony, Pargi Muncipality, Vikarabad District, represented by its Sole Proprietor Sri Sara Rajender for purchase of medical equipment under Practicing Doctors Scheme. The Promoter is offering the following property towards Collateral Security for the above term loan.

**SCHEDULE OF PROPERTY**

**Sri S.Rajender** is offering freehold interest in open land admeasuring 200 Sq.yds., covered by Plot No. 5 in Sy.Nos. 298/2 and 299/2, situated at Parigi Village and Mandal, Vikarabad District together with buildings constructed/to be constructed thereon. The property is bounded by **North:** Plot No. 12, **South:** 100' wide Road, **East:** Plot No. 6 and **West:** Plot No. 4. The surety is claiming title to the above property by virtue of Registered Sale Deed Doc. No. **3960/2017, dated 14.12.2017.**

Therefore, public are hereby cautioned not to enter into any contracts / agreement with the above borrower /surety in respect of above property. If any person/ Financial Institution / Bank have any objections, with regard to the said property, please inform the undersigned in writing with documentary proof within 7 days from the date of this notice, otherwise the Corporation will proceed with equitable mortgage by way of Deposit of title deeds. Thereafter, no complaints shall be entertained and the mortgage created in favour of corporation is valid and binding on all the concerned.

**Sd/- SENIOR BRANCH MANAGER,**
RANGAREDDY (WEST) BRANCH,
**A.P. STATE FINANCIAL CORPORATION,**
5-9-194, Chirag Ali Lane, HYD-500 001.
Place: Hyderabad, Date: 10.12.2024.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT CHEVELLA**
**I.A.NO. OF 20**
**IN**
**O.S.NO. 831 OF 2022**

**BETWEEN:**
Sri Puppalaguda Shankaraiah & Others ...Plaintiff
**AND**
Sri Puppalaguda Thirupathaiah & others ...Defendants
To

**D9 - Sri M.V.Srinivas Prasad,** Son of M.KUTUMBA RAO, aged about 38 years, Occ: Business, R/o. Flat No. P-2, Srivathsa Mansion, Shamlal, Begumpet, Hyderabad-500 016.

**D10- Sri K.Dharmendra Prasad,** S/o. K.Sharathchandra Prasad, aged about 35 years. Occ: Business, R/o. DFlat No. 111, Sadath Towers, Saleemnagar, Malakpet, Hyderabad-500 036.

**D11 - Sri T.Rajani Kumar,** S/o. T.R.K.Murthy, Aged about 30 years, Occ: Business, R/o. Flat No. 202, Sai Jyothi Nilayam, MIG-188, K.P.H.B. Colony, Hyderabad-500 085.

**D27 - SRI SAI KUMAR KOTHA,** S/o. SRI SAMBASIVA RAO KOTHA, aged about 32 years, Occ: Software Engineer, R/o. Flat No. 202, Hill View Residency, Anjali Gardens, Puppalaguda Village, Rajendranagar Mandal, Ranga Reddy, District-500 030.

**D28 - SRI MALIGIREDDY YOUGANDHER REDDY,** S/o. SRI M.JANARDHAN REDDY, aged about 29 years, Occ: Software Engineer, R/o. Plot No. 308, Nalanda Nagar, Attapur, Hyderabad-500 048.

**D29 - SRI RAVI KUMAR KOPPULA,** S/o. SRI RAMANA RAO KOPPULA , aged about 31 years, Occ: Software Engineer, R/o. Flat No. 4 & 24, Udayasri Santhi Nilayam, Anand Nagar Colony, Kondapur, Hyderabad-500 084.

**D36 - SRI G.SRINIVAS VARMA,** S/o. JANAKIRAMA RAJU, aged about 44 years, Occupation: Business, R/o. H.No. 2-97/25/J/A/24, White Fields, Kondapur Village, Serilingampally Mandal, Ranga Reddy District-500 084.

**D37 - SRI R.RAVI KUMAR,** S/o. SRI R.KRISHNA, aged about 39 years, Occupation: Business, R/o. H.No. 547/A, First Phase, Alwyn Colony, Kukatpally, Ranga Reddy, Hyderabad-500 049.

**D38 - SMT. KUAKARAPARTY SUDEEPA,** W/o. SRI RANGANADH KAKARAPARTY, aged about 29 years, Occupation: Movie Artist, R/o. Plot No. 60, Bhavana Colony, Phase-1, New Bowenpally, Secundrabad- 500 011.

**D39 - SMT. NEERUKONDA GAYATHRI,** W/o. N.SURESH, aged about 34 years, Occ: Service, R/o. Plot No. 697/A, Gokul Plots, Venkata Ramana Colony, KPHB, Hyderabad-500 085, Aadhaar Card No. 2322 3921 3087.

**D42 - SUDEEP NEMA,** S/o. LATE Dr. MADAN GOPAL NEMA, aged about 36 years. Occ: Private Employee, R/o. #202, Plot No. 219/4, Basava Sri Sadan, Sri Ram Nagar Colony, Puppalaguda Village & P.O. Rajendranagar Mandal, Ranga Reddy District-500 089, Telangana State.

Please take the notice, that the above named plaintiffs herein filed a Suit for Partition and Separate Possession against you before the Hon'ble Junior Civil Judge Court at Chevella, in respect of plaint schedule described suit land bearing in Sy.No. 166 admeasuring of Ac: 6-35 guntas situated at Kondakal Village, Shankarpalli Mandal, Ranga Reddy District and this Hon'ble court issued the notices and summons to you and the same were send to your addresses, but you are not received the same and avoided to take the said summons and notices. But the above said suit is posted on **24-12-2024** for your appearance along with your counter and written statement or if any.

Therefore, please to attend/present in this suit on: **24th December, 2024** before the Hon'ble Junior civil judge court, At Chevella at 10.30 am either in personally or with your advocate, failing which the matter will be heard and decided in your absence by this Hon'ble court as per the available material papers/documents in record. Hence this notice. (By the court order).

**Sd/- S.RAGHUNATH REDDY,** Advocate
Suncity, Ranga Reddy District,
**Mobile. 9948344621.**

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962